

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 1 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరిస్తా

- నడిగడ్డ ప్రజలకు ఎంపీ అరుణ భరోసా
- నేను ఓడిపోయాక ఈ ప్రాంత అభివృద్ధి కుంటుపడింది
- గద్వాల ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడేమీ కనబడటం లేదు
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే.అరుణ




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గురువందన కార్యక్రమంలో ఎంపీ డీకే.అరుణ గద్వాలలోని అనంత కన్వెన్షన్ లో తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం(టి పి యు ఎస్) ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి. ఉత్తమ ప్రతిభ కనపబర్చిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎంపీ డీకే.అరుణ, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి డీకే.అరుణ మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో గద్వాల అభివృద్ధికి దూరమైంది, పాలకుల దోపిడీకి గురవుతోంది. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ మరేమీ కనిపించడం లేదు. ఒకప్పుడు అభివృద్ధికి కేరాఫ్‌గా ఒక వెలుగు వెలుగిని గద్వాల ఇప్పుడు అభివృద్ధి అన్న పదానికి అమడదూరంలో కొట్టుమిట్టాడుదోంది. వారి తప్పును. నేను సరిచేస్తా. నేను ఎంపీగా ఉన్న మహబూబ్ నగర్ లో ఈ నియోజకవర్గం లేదు, అందుకే ఈ ప్రాంతం కోసం నేను అనుకున్నంత చేయలేకపోతున్నా ఒప్పుడు ఉమ్మడి మహబూబ్ నగర్ లో ఉన్న గద్వాలను నాగర్ కర్నూల్ లో కలిపారు. నాపై కోపంతో ఓ పెద్ద రాజకీయనాయకుడు చేసిన తప్పిదమే ఇది భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో ఆ తప్పును సరిదిద్దుతా. మళ్లీ మహబూబ్ నగర్ పార్లమెంటులో కలిపేస్తాం. ఇకపై 15రోజులకోసారి వస్తా. మహబూబ్ నగర్ ఎంపీగా ఏడు నియోజకవర్గాలలో ఉన్న కార్యక్రమాలు పార్టీ బాధ్యతలతో గద్వాలకు దూరమవుతున్నా అందుకే నే ప్రాంతం అభివృద్ధి అనే పదానికి రోజు రోజుకు మరింత దూరంగా జరిగిపోతోంది- జిల్లాలో ఎక్కడ చూసినా చిద్రమైన రోడ్లే కనిపిస్తున్నాయి. ఈ ప్రాంత బిడ్డగా ఈ పరిస్థితిని నేను చూస్తూ ఉండలేను. ఇకపై 15 రోజలకు ఓసారి గద్వాలకు వస్తాను. ఇకపై ఇక్కడ ఆగిపోయిన అభివృద్ధిని పునరుద్ధరిస్తాను. ఈ ప్రాంత నేతగా నమ్మిన ప్రజలకోసం నావంతు కృషి చేస్తాను. నడిగడ్డకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తా. మీరే. మార్గనిర్దేశకులు గురువులు సమాజంలో మార్గనిర్దేశకులు సమాజాన్ని సన్మార్గంలో నడిపించే విద్యను, విజ్ఞానాన్ని నేర్పించే గురువులు నిత్య పూజ్యనీయులు, ఆదర్శప్రాయుడు నూతన ఒరవడిలో విద్యా బోధన చేస్తూ దేశ ప్రగతికి మీ వంతు సహకారం అందించాల్సిన బాధ్యత మీదే ఆ బాధ్యత మీదే- ఈరోజుల్లో టెక్నాలజీ వాడకం, అనర్థాలు, ఉపయోగాలపై చిన్నప్పటి నుంచే పిల్లల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న పిల్లలు మొబైల్ వాడకం, వ్యసనం గురించి అందిరికీ తెలిసిందే- ఆ మొబైల్ ఫోన్ మిస్ యూజ్ వల్ల కలిగే నష్టాలను స్కూల్ టైమ్ నుంచే పిల్లలకు నేర్పించాల్సిన బాధ్యత గురువులదే..

తపస్ పనితీరు భేష్. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ పనితీరు భేష్ ఒకప్పుడు తపస్ అంటే చిన్న చూపు ఉండేది. కానీ ఇప్పుటు ఇద్దరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ఎన్నిక చేసేకోగల స్థాయికి చేరింది. ఈ క్రమంలో తపస్ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ పనితీరు నిజంగా అభినందనీయం ముున్ముందు తపస్ మరింత ఉన్నతస్థానాలకు చేరాలని ఆకాంక్ష ఈ కార్యక్రమంలో తపస్ స్టేట్ ప్రెసిడెంట్ హనుమంతరావు, జిల్లా ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఐ శ్రీధర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, అయ్యస్వామి తదితరులు ఉన్నారు.

## తెలుగు శాఖ అధ్యక్షులుగా కొల్లాపూర్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులుగా డాక్టర్ మార్కుపోలోనియస్ ను నియమిస్తూ ఆదివారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీ. ఎన్. శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య రమేష్ కుమార్ నియామక పత్రం అందజేశారు. అధ్యక్షులుగా వీరు రెండు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతారు.ప్రస్తుతం వీరు పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు.వీరు గతంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పోస్ట్ డాక్టరల్ యు జిసి ఫెలోషిప్,తెలంగాణ రాష్ట్ర తెలుగు సాహిత్య అవార్డు అందుకున్నారు. మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ నాగర్ కర్నూల్ డిస్టిక్ మెంటర్ గా ,గద్వాల పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ గా పని చేశారు.వీరి దగ్గర ప్రస్తుతం నలుగురు రీసెర్చ్ స్కాలర్స్ పీ ఎచ్ డి చేస్తున్నారు. వీరు జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు చైర్మన్ గా వ్యవహరించారు. వీరి నియామకం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు , రీసెర్చ్ స్కాలర్స్ అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా నిమజ్జనానికి తరలిన గణనాథుడు..

- ఐదు రోజులపాటుపూజలందుకున్న వినాయకుడు.
- విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు.
- రికార్డ్ స్థాయిలో లడ్డు వేలం.





**కోస్గి మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఐదు రోజులపాటు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి తరలి వెళ్ళాడు.ఆదివారం కోస్గి పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠపాన సమితి ఆధ్వర్యంలో పర్యావరణానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం మట్టి వినాయకుడు ప్రతిష్టించి ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ప్రతి ఏటా అత్యంత వైభవంగా పూజలందుకొని అత్యంత వైభవంగా నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం గొప్ప అనుభూతుల్ని పంచి వెళ్తున్న గజరాజ వినాయకుడిని దర్శించి భక్తి పూర్వక దివ్యానుభూతిని స్థానిక ప్రజలు పొందుతున్నారు. అందమైన తీగ లు ,వేళ్ళతో,సకల గణాలతో కూడిన గుహ లో కొలువై,అందమైన బాహ్య గజముఖ ద్వారాలతో కూడిన నిర్మాణంలో, కళ్ళ మిరుమిట్లు గొలిపే వెలుగులలో కొలువైన గణ నాథుడు 5 రోజులుగా రెండుపూటలా దివ్య పూజలందుకొని నేడు నిమజ్జ నానికి తరలుతున్నాడు. మొదటి రోజు మరియు నాలుగవ రోజు హనుమాన్ భజన మండలి, దుద్యాల వీర హనుమాన్ భజన మండలి భజనలతో ,వివిధ పాఠశాల ల చిన్నారుల నృత్యాలతో, దేశభక్తి మరియు వీరోచిత నటనలతో ఆలరింపబడిన మన గణనాథుడు నేడు నిమజ్జనానికి బయలుదేరుతున్నాడు. బాహుబలి వీర హనుమాన్ , అఘోర వాహనము మరియు అఘోరా ల అద్భుత విన్యాసాలతో నిమజ్జనము కార్యక్రమం కొనసాగింది.ఛత్రపతి శివాజీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు అన్నదానం నిర్వహించిన దాతలకు స్థానిక సిఐ సైదులు,ఎస్ ఐ బాలరాజు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. నిమజ్జనం రోజు లడ్డును వేలం వేశారు. బ్యాండ్ మేళలతో,నృత్యాలతో గణనాథుడుని నిమజ్జనానికి స్థానిక దండం చెరువుకు తరలించారు.ఈకార్యక్రమంలో ఛత్రపతి శివాజీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ దగ్గర డీజే లకు అడ్డుకట్ట - సీఐ శివశంకర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్ యాద్గిరి రూట్ లోని ఎర్ర గుట్ట దగ్గర చెక్పోస్టు ఏర్పాటు చేయడం జరిందని సీఐ శివశంకర్ తెలిపారు. కర్ణాటక నుండి డీజే లు జిల్లాలోకి రాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, డీజే లు తెస్తే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే నారాయణపేట లో ఉన్న వాళ్ళు కూడా డిజె లు పెడితే సిజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. డీజే లు వాడకం పూర్తిగా నిషేధించబడిందని వాహనదారులకు, ఉత్సవ నిర్వాహకులు ఈ విషయం గమనించాలని తెలిపారు. ప్రజలు, యువత పండుగను ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## గణనాథుడి పూజ-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి దగ్గర ఐదవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభోత్సవానికి,బాసు హనుమంతు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ముందు, గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప,రాజు నాయుడు,బాసు గోపాల్,తెలుగు రఘు,బాసు బొజ్జయ్య నాయుడు,కురవ జమన్న,ముకయ్య గల భీమయ్య,చింతమకల తిమ్మప్ప,రాజు,బాసు గోవిందు,వడ్ల రవి,ఈరన్న,సర్వేశ్, డి ఆర్.నాయుడు,పాగుంట మరియు గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వహకులు భద్రత పరమైన సూచనలు పాటించాలి...



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు విగ్రహాల వద్ద పాయింట్ బుక్స్ ను తనిఖీ చేశారు. మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు, క్రమబద్ధమైన క్యూలైన్ సౌకర్యాలు పరిశీలించారు.ఈ సందర్భంగా యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... గణేష్ మండప నిర్వాహకులు మంటపం వద్ద తప్పనిసరిగా ఉండాలని, పాయింట్ బుక్‌లో ప్రతి రోజు విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు నమోదు చేయాలని, పోలీసులు తనిఖీ కి వచ్చినప్పుడు సహకరించాలని, ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, కరెంట్ వైర్లు తో జాగ్రత్తగా ఉండాలని, భక్తులు దర్శనానికి వచ్చే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

### ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు బిజెపి నిరసన

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల బిజెపి నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పి తిరుపతిరెడ్డి మాజీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి మండల జనరల్ సెక్రెటరీ మోహన్ గౌడ్ మండల ఉపాధ్యక్షుడు దామోదర్ కోశాధికారి అనురాగ్ నాయకులు అశోక్ రెడ్డి ధర్మయ్య ఆనంద్ సాగర్ రాము తదితరులున్నారు.



## వేనెపల్లి గణేష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేనేపల్లి గణేష్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసి సుజీవాన్ రావు, రాజమౌళి, విష్ణువర్ధన్ యాదవ్, బాలపేరు, రవి నాయక్, రాజశేఖర్, రమేష్ రెడ్డి, యాపట్ల మల్లేష్, మాజీ సర్పంచ్ సుగుణాకర్, హర్ష అన్న యువసేన అభిమానులు నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ : 700 కోట్ల మంజూరు పట్ల టి ఈ జి. జేఏసీ హర్షం ...

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి ఆగస్టు నెలలో రూపాయలు 700 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీజీఈ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, కార్యదర్శి ఎస్ వరప్రసాదరావు లు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఆందోళన బాటలో పట్టిన నేపథ్యంలో ఆగస్టు నెలలో ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి బకాయిలకు గాను రూపాయలు 700 కోట్లు విడుదల చేయడం జరిగింది. అందులో 398 కోట్లు ఉద్యోగుల సప్లమెంటరీ జీతభత్యాలకు సంబంధించినది 302 కోట్లు సెప్టెంబర్ 2024 వరకు ఉద్యోగులు పెట్టుకున్న జిపిఎఫ్ పాక్షిక ఉపసంహరణ బిల్లులు మరియు పూర్తి ఉపసంహరణ బిల్లులు మంజూరు చేయడం పట్ల వనపర్తి జిల్లా టీజీఈ జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ కుమార్, వర ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.

#### సింధనూరు గ్రామంలో రోడ్లు మరమ్మతులు చేయించిన బిఆర్ఎస్ నాయకుడు

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐజ మండలం సిందనూరు గ్రామంలో ఎన్నో ఏళు గా రోడ్డు బాగు లేని విషయాలు గమనిస్తూ వస్తున్న టిఆర్ఎస్ నాయకుడు కే వీరశేఖర్ సొంత ఖర్చులతో ప్రజాసేవ చేయాలన్న తపనతో గ్రామ బస్టాండ్ నుంచి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గరికి ఆదివారం రోజున మొరం వేయిస్తూ రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఇది గమనించిన పలువురు గ్రామస్తులు ,యువత ఆయనను అభినందిస్తూ గ్రామానికి మరింత సేవ చేయాలని కోరారు. ప్రజల అండదండలతో పాటు గ్రామ యువత సహకారం ఉంటే ఇలాంటి పనులు గ్రామానికి చాలా వరకు చేస్తానని అన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు వడ్డే కృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనపురం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ జన్మదిన సందర్భంగా శాలువా తో సన్మానించి జన్మదినశు భాకాంక్షలు తెలిపిన మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వడ్డె రాములు,మహాదేవ గౌడ్ కావలి సాయిబాబా, రాజారెడ్డి, శ్రీధర్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయ్ ,శ్రావణ్, సాక్షి విలేఖరి విమల్ కుమార్, శ్రీనివాసులు ,సురేందర్ , దేవేందర్, జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

### ఊరూరా గణనాధుని ఉత్సవాలు, వైభావంగా పూజలు, కొన్నిచోట్ల ఘనంగా గణేష్ నిమజ్జనాలు

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు, భక్తులు,యువకులు చిన్నారులు అంత కలిసి ఉత్సాహంగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.గణపతి మండపల వద్దకు భక్తులు వచ్చి పూజలు నిర్వహిస్తూ ప్రసాద వితరణ చేస్తున్నారు, మండపల దగ్గర రాత్రి సమయాలలో భక్తులు, యువకులంతా కలిసి స్వామి భజనలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో మూడో రోజు శుక్రవారం వినాయక ప్రతిమలు నిమజ్జనం పూర్తి చేశారు. మరికొన్నిచోట్ల ఐదో రోజు ఆదివారం నిమజ్జనం చేశారు. అయితే చవితి ఉత్సవాల్లో ఎక్కడైనా అపశృతి కలగకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు తెలియజేస్తున్నారు. అజాగ్రత్త గా ఉంటే ఆపాయమేనని,నిర్వాహకులందరు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. మండల వ్యాప్తంగా 69 వినాయక విగ్రహాలకు ఉత్సవ నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకున్నారు. ఆదివారం సుమారు 15 వినాయక ప్రతిమలు నిమజ్జనానికి తరలి వెళ్ళనున్నాయి. తొమ్మిదో రోజున కొన్ని నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జన వేడుకలు జాగ్రత్తలు పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించరాదని ఉత్సవ కమిటీ సభ్యులకు రేవల్లి ఎస్సై రజిత సూచించారు.



## మాన్ కి బాత్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు

**రేవల్లి మెజార్ న్యూస్ :** ఆదివారం నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో రేవల్లి మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మనివర్ధన్ సాగర్ మాట్లాడుతూ మంకీ బాత్ కార్యక్రమంలో ప్రధానంగా యువతకు, రైతులకు ప్రయోజనం చేకూరేలా అనేక కొత్త పథకాలను ప్రకటించడం జరిగిందని, యువతలో నైపుణ్యాన్ని పెంచేందుకు కొత్త శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ అజయ్ గౌడ్, రేవల్లి ఇంచార్జ్ ప్రవీణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని కుంటవీధిలో లక్ష్మమ్మ దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మురళీ,సురేష్, రవి బ్రదర్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జెడ్పి మాజీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై విఘ్నేశ్వరుని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న- బాసు శ్యామల,హనుమంతు నాయుడు

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డు నందు మరియు బీంనగర్ కాలనీ నందు ఏర్పాటుచేసిన గణనాథుడులను బాసు శ్యామల,హనుమంతు నాయుడు దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం, కమిటీ సభ్యులు వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి,గంజిపేట రాజు,ఎస్.రాము నాయుడు,డి.శేఖర్ నాయుడు,శ్రీ రాములు,తిరుమలేష్,భీమన్న,రజిని బాబు,మరియు నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మద్దూర్ లో గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**మద్దూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న సిఆర్ కిరాణం షాప్ లో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కాలు నిల్వ ఉంచి ప్రజలకు విక్రయిస్తున్నారని, పక్క సమాచారంతో స్థానిక ఎస్సై విజయ్ కుమార్ దాడులు నిర్వహించారు. కిరాణా షాపులో సుమారుగా 15,235/-రూపాయల విలువగల అంబర్ జర్ధ, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని, స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. షాప్ ఓనర్ విష్ణు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్ధ గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ప్రజలకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.



## మేఘన అభయస్థం భరోసా మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలోని నిరూపేదరాలైన బోయ జానమ్మ మరణ వార్త కాంగ్రెస్ కార్యకర్తల ద్వార తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి బోయ జానమ్మ మృతి పట్ల ఆమె దహన సంస్కరణకు 5000/-రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైలర్ రవి ,నందిమళ్ల కురుమన్న,చిన్న మన్యం,గొడుగు రామచంద్రయ్య,మేస్త్రి కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు బోయ స్వామి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఆర్థిక సహాయాన్ని అందుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డి కిధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



## గణేష్ మండపాల నిర్వాహకులు భద్రతాపరమైన సూచనలు పాటించాలి. దామరగిద్ద ఎస్ఐ : పి.రాజు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్సై పి.రాజు గణేష్ విగ్రహాల దగ్గర పాయింట్ బుక్స్ తనిఖీ నిర్వహించి ,మండపాల నిర్వహకులకు, వాలంటీర్లకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై పి.రాజు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద ఏలాంటి దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద వాలంటీర్లు తప్పకుండా ఉండాలని సూచించారు.పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు సహకరించాలని, మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కలిగి ఉండాలని, నాణ్యమైన విద్యుత్ వైర్లు ఉపయోగించాలని, భక్తులు గణేష్ విగ్రహం దగ్గరకు వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు ,అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు.



## మహాదేవ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మిత్ర బృందం

**మక్తల్ మేజర్ న్యూస్ :** గత ఐదు రోజుల క్రితం మండల పరిధిలోని పంచలింగాల గ్రామానికి చెందిన మహదేవ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఆదివారం వారి ఇంటి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి 32 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇకముందు కూడా వారి కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చినా మేము అండగా ఉంటామని మహదేవ్ మిత్ర బృందం వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు రుద్రసముద్రం రామలింగం, గోవర్ధన్, అంజి, రాజు, తిమ్మప్ప, నరసింహ, రాము, గోవింద్,చెన్నప్ప, వెంకటేష్,జనార్ధన్, జగదీష్, నర్సింహ, వెంకటేష్, రామలింగం తదితరులు ఉన్నారు.



## నిమజ్జనానికి డీజే కు పర్మిషన్ లేదు. ఎస్సై మాధవరెడ్డి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వినాయక నిమజ్జనానికి డీ జే కు ఎలాంటి పర్మిషన్ లేదని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని వినాయక నిమజ్జనానికి డీజే కు పర్మిషన్ లేదని, సిట్టింగ్ డీజేలు, సింగల్ పిన్ డీజే లు తదితర వాటికి కూడా ఎలాంటి పర్మిషన్ ఇవ్వబడవని తెలిపారు, ఒకవేళ ఎవరైనా డీజే కు అడ్వాన్స్ ఇచ్చినచో నష్టపోతారని, తిరిగి అడ్వాన్సు తీసుకోవాలని సూచించారు, నిమజ్జనానికి డీజే లకు పర్మిషన్ వస్తదని అసత్య ప్రచారాలు నమ్మొద్దని స్పష్టం చేశారు, నిమజ్జనం ను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై పేర్కొన్నారు, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.



# నేటినుండి ఎల్ఐసి వారోత్సవాలు

**పాలమూరు మేజర్ న్యూస్:** నేటి నుండి ఎల్ఐసి ఆధ్వర్యంలో బీమా వారోత్సవాలు నిర్వహించనున్నారు. వారం రోజులపాటు జరిగే వారోత్సవాల్లో మొదటిరోజు ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ వద్ద ప్రచార నిర్వహించనున్నారు. సీనియర్ ఉద్యోగులు, ఏజెంట్లు, మొదటి కస్టమర్ని అభినందించడం చేయనున్నారు. రెండవ రోజు జిల్లా ప్రధాన స్టేడియం మైదానంలో ప్రచారం నిర్వహించి, ఎల్ఐసి ఉద్యోగులకు కిజ్ పోటీలు నిర్వహించనున్నారు. మూడవరోజు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ప్రచారం నిర్వహించడంతోపాటు, ఏజెంట్లకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. నాలుగవ రోజు వివిధ ఆటల పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయనున్నారు.

## మండల కాంప్లెక్స్ ఎదుట రోడ్డు మరమ్మతులు చేయాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కాంప్లెక్స్ ఎదుట రోడ్డు మరమ్మతు చేయాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాంప్లెక్స్ వద్ద బీటీ రోడ్డు కోతకు గురి అయింది, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు వచ్చే ప్రజలు, బైకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వరద నీటి ప్రభావంతో కోతకు గురైన బీటీ రోడ్డును మరమ్మతు చేపట్టి ప్రజల రాక పోకలకు గల సౌకర్యం మెరుగు పరచాలని ప్రజలు చెప్తున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు.



**గద్వాల మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎస్పీ గణ నాథునికి పూజ నిర్వహించిన అనంతరం పోలీస్ అధికారులకు, ప్రజలకు, పోలీస్ సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను సామరస్యంగా, అందరూ కలసి శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో శ్రేయస్సు, సౌభ్రాతృత్వం నెలకొనేలా భక్తి, సేవా కార్యక్రమాలు కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల సి.ఐ. శ్రీను, శాంతినగర్ సీఐ టాటా బాబు, ఆర్ ఐ వెంకటేష్, ఎస్సై లు, ఆర్ ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### - సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని గ్రామాలలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలలో పాత ఇండ్లు కూలి ప్రజలు నిరాశ్రయులయ్యారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు లేని పేదలను గుర్తించి వెంటనే గృహాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఇంకా అనేక కుటుంబాలు నివసిస్తున్నందున ప్రమాదాలు సంభవించే అవకాశముందని, ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామాలలో స్థానిక పాలన లేకపోవడంతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని, ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కేసు మల్ల సైదులు, సిఐటియు నాయకులు గంధసిరి మనోహర్, హరీష్, రైతు సంఘం నాయకులు శ్రీను, చలమల రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత రక్తదానంతో ఆదర్శంగా నిలవాలి

### ఆర్ ఎస్ ఎస్ సంఘ చాలక్ డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రక్తదానం ప్రాణదానం రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి యువకులకు పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పేరపళ్ళ గ్రామ యువత ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించించరు అనంతరం ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా ముందుకు రావాలని చెప్పారు. రక్తదానంపై ఉన్న వివిధ అపోహలను మూఢనమ్మకాలను నమ్మకుండా రక్తదానం చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల పై అవగాహన కల్పించారు యువకుల లో రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్న పేరపళ్ళ గ్రామ యువ మండలి సభ్యులను అభినందించారు. అనంతరం మాజీ సర్పంచ్ ,ఎంపీటీసీ నర్సింలు గౌడ్ రక్తదానం చేయుటకు ముందుకు వచ్చిన యువకులను అభినందించారు ఈ రక్తదాన శిబిరంలో 24 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లుశిబిర నిర్వాహకులు వెంకట్ రాములు గౌడ్, భీమేష్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, సాయి కుమార్, శ్రీనివాస్, కుంటి వెంకటప్ప, వర్కూర్ వెంకట్ రెడ్డి , రాజు, బసప్ప లు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**- మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన, అనుచితమైన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీ, మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినటువంటి నిరసన కార్యక్రమం గద్వాల పట్టణ కేంద్రం వైఎస్సార్ చౌక్ దగ్గర రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన, అనుచితమైన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా అలాంటి వ్యాఖ్యలు ఆడవారి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం మర్యాద కాదని తీవ్రంగా విమర్శించారు. భారతీయ సంస్కృతిలో స్త్రీని గృహలక్ష్మిగా, మాతృదేవోభవ అని పూజిస్తారు. అటువంటి ఆడవారి గౌరవాన్ని కించపరచడం దేశ ప్రజల భావజాలానికి అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆడవారిని తక్కువ చేసి మాట్లాడే వాడికి సమాజంలో స్థానం ఉండకూడదని, రాజకీయ నేతగా ఉన్న రాహుల్ గాంధీ కనీస మర్యాదలు పాటించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవి కుమార్ ఎక్భోటే,శ్యామ్ రావ్, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, బిజెవైఎం నాయకులు పాండు,గాంజా సాయి,మోహన్ రెడ్డి, రమేష్,శంకర్,తిమ్మన్న,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బంజారా కట్టు బొట్టు కనుమరుగు

**- తండాల్లో తగ్గుతున్న సాంప్రదాయ దుస్తులు**

**- ఆసక్తి చూపని యువతులు, మహిళలు**

**లింగాల,మేజర్ న్యూస్ :** లంబాడీలు అంటేనే వారి కట్టు బొట్టు వైవిధ్యంగా ఉండే వారి వస్త్రధారణ తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ, నీలం తదితర విభిన్న వర్ణాలు, అద్దాలతో కూడిన లంబాడ మహిళ వస్త్రధారణ ముచ్చట గొలుపుతాయి మెడ, చెవులు, ముక్కుకు వారు అలంకరించే అభరణాలు సైతం వైవిధ్యం గానే ఉంటాయి. ఒకప్పుడు ఊరికి దూరంగా తాండలో ఉండే లంబాడీలు ఇప్పుడు ఆధునికత వైపు మొగ్గు చూపుతున్నారు. ఆధునిక నాగరికతకు దీటైన దుస్తులతో ఆకట్టుకుంటున్నారు. అయితే తమ సంస్కృతికి నిదర్శనంగా నడుస్తున్న సంప్రదాయ వస్త్రాలు సమీప భవిష్యత్తులో పూర్తిగా కనుమరుగు అవుతాయని లంబాడ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంప్రదాయ సందర్భాలు పండుగ పైన పిల్లలు తమ సంప్రదాయ దుస్తులను ధరించాలని ఆకాంక్షిస్తున్నారు. తండాలు చోటుచేసుకున్న బంజారాల వస్త్రధారణలో మార్పులపై మేజర్ న్యూస్ ప్రత్యేక కథనం. సింధూ నాగరికత కాలం నుంచి సింధూ నాగరికత నాటికి బంజారాల పునాదులు దక్షిణ భారతదేశంలో ఉన్నాయని చరిత్ర పరిశోధకులు పేర్కొంటున్నారు. రాజస్థాన్ కు చెందిన రాజ వంశీయులుగా పిలవబడే వీరు దేశంలో అన్ని ప్రాంతాల్లో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వీరిని లంబాడీలు, సుగాలీలు, బంజారాలు అని వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తారు.



**బంజారాల ముఖ్యమైన పండుగ తీజ్ (మొలకల పండుగ) :** తండాలో ఏ కార్యం జరిగినా పెళ్ళి, పుట్టుకలు, చావులు, పండుగలు అయినా సామూహికంగా తండా పెద్దలే జరిపించేవారు. పెళ్ళి అయితే ఆ తండాలో ఉన్న ప్రతి ఒక్కరూ కలిసిపోయేవారు. ఇంటిల్లిపాదీ భోజనంచేసే వారు. ప్రతి మనిషి తంతులో పాల్గొనాల్సిందే. పాటలతో లంబాడీలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు. వారు మేరామ, త్వళ్జ, సీత్ల, మంత్రల్, హింగ్ల, ధ్వాళ్ ఆంగళ్, కంకాళీ. వర్షాలు కురవాలి, పంటలు బాగా పండాలి, పెళ్ళికాని అమ్మాయిలకు మంచి కాపురం దొరకాలి. సుఖ సంతోషాలతో అత్తగారి ఇంటికి వెళ్ళాలి, పంటలు పండేవిధంగా పచ్చగా కాపురం ఉండాలని మేరమ్మను కోరుకుంటారు. తీజ్ 9 రోజులు జరుపుకుంటారు. నవధాన్యాలు బుట్టలో వేసి మొలకతీస్తారు. ఏ మొలకబాగా వస్తుందో ఆ పంట వేసుకోవాలని తండాలో పెద్దలు నిర్ణయిస్తారు. శాస్త్రీయంగా విత్తనాలు వేసుకుంటారు. పంటలు పండిస్తారు.

**వస్త్రధారణలో ఎన్నో ప్రత్యేకతలు :** దేశంలోని ప్రజల వస్త్రధారణ, అలంకరణ లో లంబాడీల వేషధారణ ప్రత్యేకంగా ఉంటుంది. ముఖ్యంగా అలంకరించుకునే ఆభరణాలు ప్రాచీనతను గుర్తు చేస్తాయి. బంజారా మహిళలు కాళీ, పేటియా, టుక్రి, గూంగుటో తయారు చేసుకుంటారు. తలపై ముసుగు లంబాడి భాషలో ( టూక్రి, గూంగటో), వెడల్పాటి ముక్కు పుడక కు ( భూరియా ), చెవి కమ్మలు ( కనేమా కమ్మల్), లంగా ( పేటియా), అద్దాల జాకెట్టు ( కాళీ ), కాళ్లకు పట్టీలు ( టాంగేమ కస్సే, వాంకడి) పాపాడ బిల్లా ( టిక్కీ), గాజులు (బలియ), ముక్కు పూడక ( ఫూల్లి), చెవులు మీదులుగా వేలాడే బుట్టలు ( టోప్లీ) ఉంటాయి. ఒక రకంగా చెప్పాలంటే ఎంబ్రాయిడరీ అనేది బంజారా మహిళల నుంచి ఆవిర్భవించింది. జుట్టు వెండి గుర్తులు, దుస్తువులు రంగురంగుల పూసలతో అల్లికలు ఆకట్టుకుంటాయి. ఒంటిపై సాంప్రదాయ పచ్చబొట్లు వేయించుకుని లంబాడా మహిళలు తాండ లో కనిపిస్తారు. ఆధునిక జీవనానికి అలవాటుపడిన నేటి తరం మహిళలు సంప్రదాయ దుస్తులకు బదులుగా మోడ్రన్ డ్రస్సులు వైపు మొగ్గు చూపుతున్నారు. లంబాడ దుస్తులు బరువుగా ఉండటం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడం మోడ్రన్ డ్రస్సులతో వారి సంప్రదాయ దుస్తులు కనుమరుగవుతున్నాయి అని బంజారా పెద్దల అభిప్రాయం.





**సంస్కృతి అంతరించి పోకుండా ప్రయత్నం :**
అంతరించి పోతున్న బంజారా సంస్కృతి కి ఆజ్యం పోస్తూ వారు ధరించే ప్రత్యేక దుస్తుల తయారీని జీవనోపాధిగా ఎంచుకున్నారు. తన కుటుంబమే కాకా మరి కొందరికి జీవనోపాధి ఇస్తు, నిరుద్యోగులకు ఆదర్శంగా నిలిచారు మండల కేంద్రమైన లింగాలకు చెందిన జరుపుల దశరథం వ్యవసాయ కుటుంబంలో పుట్టి బిఈడి పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో స్వయం ఉపాధి పై దృష్టి సారించాడు. కనుమరుగు అవుతున్న బంజారా సంస్కృతిని జీవం పోస్తూ బంజారా మహిళలు వేసుకునే ప్రత్యేక దుస్తువులను తయారు చేస్తూ మరి కొందరు మహిళలకు ఉపాధినిస్తూ వివిధ ప్రాంతాలకు విక్రయలు చేస్తున్నాడు. ప్రభుత్వం చేయూత నివ్వాలి –జరుపుల దశరథం ఆర్థిక పరిస్థితులు బాగులేక కుట్టుమిషిన్ల ద్వారా దుస్తువులు తయారు చేస్తున్నాం ప్రభుత్వం చేయూత ఇస్తే ఆధునిక పరికరాలు తీసుకొచ్చి మరింత మందికి ఉపాధి అవకాశాలు ఇస్తాను.



## రాజోలి మండల బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



రాజోలి మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమ్మని తిట్టడం నీ తీవ్రంగా ఖండిస్తున్నాం. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నామంటూ బిజెపి రాజోలి మండల అధ్యక్షులు కే శశి కుమార్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ తల్లి ఎవరికైనా తల్లి అని,ఒక ఆడ తల్లిని తిడితే ఊరుకునే ప్రసక్తే లేదు,బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎలక్షన్లలో బిహార్ ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ వాళ్ళు ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు,మరి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ దొంగ ఓట్ల ద్వారా గెలవలేదా అని బీజేపీ ఆరోపించింది,దీనిపై కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ గారి అమ్మగారిని విమర్శిస్తూ నోటికి వచ్చిన విధంగా తిడుతూ మాట్లాడటం రాహుల్ గాంధీ లాంటి వారికి తగదన్నారు,దీనిపై బీజేపీ నాయకుల స్పందించి రాజోలి లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలి అని ప్రయత్నిస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేసి బిజెపి నాయకుల్ని ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది,ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు ఉపాధ్యక్షుడు %దీ% అంజి ఉపాధ్యక్షుడు కొంకతి రాము కోశాధికారి రాజేష్ అరెస్ట్ చేసిన వారిలో ఉన్నారు.

## ఏకగ్రీవంగా రెడ్డి నూతన కార్యవర్గం ఎన్నిక



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మండలాల రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయ ప్రాంగణంలో జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు వెంకటరామారెడ్డి, నియోజకవర్గం రెడ్డి సంఘం అధ్యక్షులు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండలాల అధ్యక్షులుగా మల్లారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పురుషోత్తం రెడ్డి,సుగిరెడ్డి,ప్రధాన కార్యదర్శి గా మహిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి గా అరవింద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారిగా గోపాల్ రెడ్డి, సహ కోశాధికారిగా రాఘవేందర్ రెడ్డి, సలహాదారులుగా రాఘవరెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి,బాల్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో వెనుకబడిన వారిని ఆదుకునేందుకు, వారి సమస్యలు పరిష్కరానికి పోరాడుతామన్నారు. అదేవిధంగా రెడ్డి సంఘం అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని నూతన అధ్యక్షులు మల్లారెడ్డి అన్నారు. అనంతరం నూతన సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ఉమ్మడి జిల్లా నాయకులు లింగారెడ్డి నారాయణపేట జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, శివరాం రెడ్డి, మైపాల్ రెడ్డి, ఉట్కూర్ మండల అధ్యక్షులు జయప్రకాశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, తిప్పారెడ్డి, అనిమిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఉమ్మడి మండలాల రెడ్డి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. లారీ బులోరా వాహనం బైక్ వరుసగా ఢీకొనడంతో బైక్ పై ఉన్న వ్యక్తి ఉపేంద్ర ఎగిరి కింద పడటంతో ఆ వ్యక్తికి తీవ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రాము ఘటన స్థలానికి చేరుకొని గాయలతో ఉన్న క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను దర్యాప్తు చేస్తున్నమన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఎస్పి కార్యాల యగణపతి నిమజ్జనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం మూడు రోజులపాటు విశేషంగా పూజలు అందుకొని శనివారం రాత్రి ఘనంగా నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి తరలి వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం జిల్లా పోలీసులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఏకరూప దుస్తులు ధరించి పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. నరసింహ, జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలును సందర్శించిన డిఫెన్స్ కౌన్సిల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్. నాగేశ్వరీ ఆదివారం మహ బూబ్ నగర్ జైలును సందర్శించారు. అక్కడ ఉన్న జైలు సూపర్డెంట్ ను కలిస్ అక్కడ వున్నా ఖైదీలతో మాట్లాడారు. వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ద్వారా మంచి జరుగుతుందని తెలిపారు . వారికి భోజనాలు సరైన సదుపాయాలు అందు బాటులో ఉన్నాయా లేదాఅని తెలుసుకున్నారు.వారికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ గురించి వివరించారు. అప్పటికప్పుడు ఇద్దరు ఖైదీలను విడిపించారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి తీవ్ర నిరసన

**- తల్లి విలువ తెలియని కాంగ్రెస్**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీహార్ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిర సిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం బిజెపి కార్యకర్తలుభగ్గుమన్నారు.ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి నాయకులు కార్యకర్త లు నల్లబ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ కి,కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ లు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తల్లి కానీ దేశం పట్ల ఎలాంటి అభిమానం లేదని అన్నారు.అసలు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తల్లిని రాహుల్ గాంధీ దూషించడం పట్ల మండిపడ్డారు.ప్రధానిని తల్లి కడుపున ఎలా పుట్టావని దూషించడం ఆతల్లి విలువ తెలియని వారే అలా మాట్లాడుతానని అన్నారు. తల్లిదండ్రులకు,దేశానికి విలువ ఇవ్వని ఈ నాయకుల నుంచి ఇంత కంటే ఏమి ఆశిస్తామని అన్నారు.కానీ తల్లి దండ్రులు,దేశాన్ని గౌరవించని వారు కాలగర్భంలో కలిసి పోయారని అన్నారు.రాహుల్ గాంధీ నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడాలని హితవు పలికారు.లేకపోతే దేశ ప్రజలు తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,రాష్ట్ర నాయకుడు కేంచే శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్,మండల బిజెపి అద్యక్షులు జ్యోతి,నాయకులు కృష్ణ,సత్య రఘుపాల్,రమేష్,లప్ప అశోక్,వై.నారాయణరెడ్డి,గోపాల్ యాదవ్,నక్క నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి సతీ సమేతంగా పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయక మండపంలో ఆదివారం గణనాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. సతీ సమేతంగా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని అపోహలకు గురి కావద్దని, ఏదైనా సమస్య ఉన్న ఏదైనా సమాచారం ఉన్నట్లయితే డయాల్ 100,స్థానిక పోలీసులు సమాచారం అందించాలని ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కాలనీ వాసులకు జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు, శ్రీమతి బండి అపర్ణ వినాయక మండప నిర్వాహకులు కాలనీవాసులు, ఎస్పీ సీసీ, మధు, సూరా రవీందర్, పురుషోత్తంశెట్టి, నరేంద్రచారి, భాస్కర్ నాయక్, గట్టయ్య, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రవి కుమార్ రెడ్డి, వెంకట్ స్వామి, రామకృష్ణ, కాలనీ మహిళలు అశ్విని, ప్రసన్న, మంజుల, పల్లవి, నేహా, మానస, లలిత, సరస్వతి, భారతి, సూర్య కళ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ త్రిబుల్ ఐటీ మహబూబ్నగర్‌లో ఆదివారం స్టూడెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఫర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కీ నిర్వహించారు. కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా ప్రొఫెసర్. జి.ఎన్. శ్రీనివాస్ వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవిద్యాలయం హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించినారు .విద్యార్థులు కొత్త టెక్నాలజీ నేర్చుకోవాలి సిలబస్ తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, కోడింగ్ స్కిల్స్, లీడర్షిప్ క్వాలిటీస్ మరియు టైం మేనేజ్మెంట్ కలిగినటువంటి విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదుగుతారని అన్నారు. వివిధ రంగాలలో జ్ఞానం పొందితే అవి విద్యార్థి యొక్క కెరియర్ లో ముందంజ ఉండటానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎంటర్ప్రెన్యూర్ గా ఉద్యోగాలు కల్పించే వారిగా ఎదగాలి అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల మరియు న్యాయ కళాశాల కొత్తగా స్థాపించామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ పాటర్న్ గా ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ వైస్ ఛాన్సర్ త్రిబుల్ ఐటీ బాసర నిర్వహించారు. చీఫ్ గెస్ట్ గా ఇటిక్యాల పురుషోత్తం వైస్ చైర్మన్- %×% తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఐటీ మహబూబ్నగర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయిచెడు గ్రామంలో బీజేపీలో చేరికలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండల పరిధిలోని రాయిచెడు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. అచ్చంపేట మాజీ శాసన సభ్యులు డా. గువ్వల బాలరాజు సమక్షంలో కండువా కప్పి వారిని బీజేపీలో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా డా. బాలరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అచ్చంపేట గడ్డపై బీజేపా జెండా ఎగరబోతోందని, ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎల్లప్పుడూ కార్యకర్తలకు తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు.బీజేపాలో చేరినవారిలో ఇంజమూరి తిరుపతి, ఎత్తపు మధు, సొంట తిరుపతయ్య, చందన్ సింగ్, అభిషేక్ సింగ్, జూలూరి మహేష్, గొడుగు అశోక్, బాలరాజు, నాగరాజు, విగ్నేశ్వర్, కృష్ణ, చింటూ, సొంట బాలు యాదవ్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ అధ్యక్షులు సొంట రవి, శ్రీకాంత్ సింగ్, ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి మొగిలి అంజి, జగదీశ్ యాదవ్, దామెర్ల రవి, దుర్గ సింగ్, దామెర్ల చంద్రమౌళి, సంజయ్, జజాల అంజి, శ్రీను, మల్లేష్, రాము, కొట్ర అంజి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కల్వకుర్తి బిజెపి నాయకులు హైదరాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవి గౌడ్, చందు ముదిరాజ్, పానుగంటి శివ కుమార్, తగుల వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్, వాకిటి శ్రీకాంత్, లక్ష్మీ నరసింహ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా గణపతి హెూమం





**రాజోలి మేజర్ న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో శ్రీ అడివేశ్వరస్వామి దేవస్థానమందు నెలకొల్పిన శ్రీ మహా గణపతి కి ఈరోజు (ఆదివారం) స్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యహ్నం శ్రీమహా గణపతి హెూమం నిర్వహించి స్వామి వారికి మహా మంగళహారతి ఇచ్చి తరువాత అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . రేపు అనగా సోమవారం మధ్యహ్నం2గంటల నుండి గణపతి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు భక్త వినాయక బృందం వారు తెలియజేశారు.

## మట్టి విఘ్నేశ్వరుని నిమజ్జనం చేసిన - యువకులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణ పాత బస్టాండు లోని వర్ష మొబైల్ షాప్ నందు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని కృష్ణానది లో యువకులు ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. నది ఒడ్డున ముగింపు పూజలు చేసి తమ కోరికలు తీర్చి విఘ్నాలు తొలగాలని కోరినట్లు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుత్ సభ్యులు నగేష్, ధరూర్ రవి,గోవింద్, జగదీష్, రాజ నరసింహ, జయసింహ,శివ శంకర్,మహేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## అతి త్వరలో పెద్ద ధన్వాడ గ్రామానికి ఆర్టీసీ రవాణా సౌకర్యం

**కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ , కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్దదన్నవాడ గ్రామంలో మొన్న జరిగిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పర్యటనలో గత పది సంవత్సరాల నుండి బస్సులు లేక గ్రామ విద్యార్థులు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రజలు సంపత్ కుమార్ కు విన్నవించగా దానికి సానుకూలంగా స్పందించిన సంపత్ కుమార్ గద్వాల డిపో మేనేజర్ తో చరవాణిలో మాట్లాడి వెంటనే పెద్దదానివాడ గ్రామానికి బస్సు పునరుద్ధరించాలని దానికి సంబంధించి రిక్వెస్ట్ లెటర్ ను మీకు పంపిస్తున్నాం అని చెప్పి డిపో మేనేజర్ కు తెలపడం జరిగింది ఇట్టి విషయాన్ని సంపత్ కుమార్ లెటర్ హెడ్ తో ఉన్న పత్రాన్ని ఆయన సంతకం చేసిన దానిని తీసుకొని గద్వాల డిపో మేనేజర్కు అందించడం జరిగింది. డిపో మేనేజర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆర్టిసి బస్సు వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటామని త్వరలోనే ఆర్టిసి బస్సు పునరుద్ధరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దదన్నడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలెగ్జాండర్, ప్రకాష్ యోనా తదితరులు ఉన్నారు.

# ఉప్పల గ్రామంలో మేము సైతం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో ఆదివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరమును ఆదిత్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మేము సైతం స్వచ్ఛంద సంస్థ, ఇట్టి కార్యక్రమంలో ఉచిత వైద్యంతో పాటు ప్రజలకు వివిధ రకాల సీజనల్ వ్యాధుల మందులను అందించారు. అనంతరం ఆదిత్య హాస్పటల్ డాక్టర్ పి జి శ్రీనివాస్ వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతునడంతో ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరిస్తే చాలావరకు వ్యాధులను అరికట్టే అవకాశం ఉందని అన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులకు సంబంధించిన జ్వరం, మలేరియా, బిపి, షుగర్ వివిధ రక్త పరీక్షలను నిర్వహించారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ ఊరిలో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరంలో ఏర్పాటు చేయడం అనేది చాలా ఆనందించదగ్గ విషయము అభినందించడం విషయము అన్నారు. డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక మండపాలలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం రోజు భక్తుల ఆహ్వానం మేరకు పలు వినాయక మండపాలు సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి పట్టణం, సాయి నగర్,ఐజయ్య కాలని నిర్వాహకులు, సాదరంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ విజయ గణపతి విఘ్నాలు తొలగించి విజయాలు కలిగించాలని,తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, కే మాణిక్యం, మాధవరెడ్డి, డేగ మహేశ్వర్ రెడ్డి, సునీల్ వాల్మీకి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, నాయకులు క్రాంతి, మధు, కార్తిక్, బాలపిరు సుకుమార్ నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో పాల్గొన్న ఐజ ఎస్సై శ్రీనివాసరావు



**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలోని భరత్ నగర్ కాలనీ పోతుల జనార్దన్ రెడ్డి ఫామ్ హౌస్ దగ్గర ఉంచిన వినాయకుని కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం రోజున పూజలో పాల్గొన్న అయిజ ఎస్సై శ్రీనివాసరావు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పట్టణ ప్రజల్లో నే కాక ఐజ మండల పరిధిలో జిల్లాలో నేరాల సంఖ్య తగ్గిన వినాయకుడు చూడాలని వినాయకుని ప్రార్థనలో కోరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ వారికి ధన్యవాదాలు చెబుతూ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ వారు ఎస్సై శ్రీనివాసరావును సన్మానించారు. వారి వెంట పోలీస్ సిబ్బందితో పాటు కమిటీ కుటుంబ సభ్యులు, ప్రజలు, కాలనీవాసులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ప్రత్యేకస్థానం - రాష్ట్ర సేవాదళ్ సలహాదారులు సుభాష్ ఖత్రి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ప్రత్యేక స్థానం ఉందని రాష్ట్ర సేవాదళ్ విభాగం సలహాదారులు సుభాష్ ఖత్రి అన్నారు. చివరి ఆదివారం సందర్భంగా పట్టణంలోని రాజు గృహకల్పలో సుభాష్ ఖత్రి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గజగౌని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. సుభాష్ ఖత్రి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ విభాగం ముందుండి పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సేవాదలకు ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. జిల్లాలో సేవాదళ్ ను మరింతగా బలోపేతం చేయాలని కోరారు. ప్రతి నెల చివరి ఆదివారం సేవాదళ్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు .కార్యక్రమలో రామ్ చందర్, ఎండి షరీఫ్, ప్రభాకర్, సేవాదళ్ అసెంబ్లీ ఇన్చార్జి జగదీష్, పట్టణ అధ్యక్షులు అలీ, దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జి వేణుకుమార్, నాయకులు అశోక్, వెంకటలక్ష్మి, యూసుఫ్, శ్రీరాములు, లోక్ నాథ్, దేవన్న, నారాయణ, మమ్మద్ ఖాదర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుక



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాలించిన ఐదేళ్లలో కొల్లాపూర్ నియోజక వర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. పాలించిన ఐదేళ్లలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేదకు ఎల్ఓసీలు సైతం మంజూరు చేయించి ఆదుకున్నారన్నారు. ఆపదలో ఉంటే పిలిస్తే పలికే నాయకుడు హర్షన్న అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లాలయ్య, తీలపల్లి గ్రామ అధ్యక్షుడు కన్నా రెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్ కె .రామకృష్ణ, యూత్ అధ్యక్షుడు మిద్దె రాజు, యాప చెట్టు లాలు, ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన నవ్య అనే 4వ తరగతి చదివే విద్యార్థిని బ్రెయిన్ సంబంధిత సమస్యతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థిని నవ్య నివాసానికి చేరుకొని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల నగదును ఫౌండేషన్ సభ్యులతో కలిసి అందజేశారు. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు మిత్ర ఫౌండేషన్ ద్వారా సహాయం చేస్తున్నట్లు చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రసూల్ ఖాన్, శ్రీకాంత్ నేత, రవుఫ్, జిలాని, సలీం, మహేష్, అరవింద్, కార్తీక్, అలీం తదితరులు ఉన్నారు.

## ఆశాదీప్ రెడ్డికి అభినందనలు తెలిపిన చారగొండ వెంకటేష్..



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను సొంత నిధులతో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయతీ ఆశాదీప్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్ అభినందనలు తెలిపారు. శనివారం తాండ్ర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు, సైన్స్ ల్యాబ్, తరగతి గదులను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు, పాఠశాల సైన్స్ ల్యాబ్ కు, తరగతి గదుల ఫర్నిచర్ కు సహకరించిన ఆశాదీప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ప్రభుత్వ బడులను ప్రోత్సహిస్తూ తన వంతుగా సహకరిస్తున్న కాయితీ ఆశాదీప్ రెడ్డి మునుముందు మరెన్నో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ళ గ్రామానికి చెందిన నాప రాములమ్మ, చిక్కుండ పద్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని జిల్లెళ్ళ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇరు ఇరు బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 5వేల చొప్పున ఆర్థిక సాయం తన అనుచరుల ద్వారా అందజేశారు. పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతుగా సాయం చేస్తున్నట్లు ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షుడు పందు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ జి.ఆనంద్, నరేష్, విష్ణు, మల్లయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, యాదయ్య, ఈదమయ్య తదితరులు ఉన్నారు.

## వృద్ధురాలు దారుణ హత్య



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలికే పాడు గ్రామంలో శనివారం రాత్రి 50 ఏళ్ల వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన షేక్ మహముద చోటా మియా ఇద్దరు భార్యాభర్తలు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు అయితే శనివారం రాత్రి చోట మియా భార్య షేక్ మహముద (50) ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలి యని వ్యక్తి కత్తితో గొంతు కోసి హత్య చేశారు ఈ విషయం తెలుసుకున్న ఎస్సై నరేష్ కుమార్ సి ఐ కృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్ ద్వారా దర్యాప్తు చేపట్టారు అయితే సంఘటన జరిగినప్పటి నుంచి భర్త చోటే మియా పరారీలో ఉన్నట్లు తెలిసింది భార్యాభర్తలు గొడవపడి భర్త హత్య చేసి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అంతేగాక కల్లు దుకాణం దగ్గర గొడవపడ్డారని గ్రామస్తులు తెలిపారు దీంతో బలమైన అనుమానం వ్యక్తం అవుతుంది మృతురాలికి ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు కుమారులుబ్రతుకు దేరువు కోసం హైదరాబాదులో ఉంటున్నారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఎస్సై తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల పై పని భారం తగ్గించాలి

**- ఆర్టీసీలో యూనియన్ కార్యక్రమాలు అనుమతించాలి**

**- ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి రవీందర్**




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం లో జరిగిన ఆర్టీసీ ఎస్ డబ్లు ఎఫ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమావేశం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి రవీందర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల పై పని భారం తగ్గించాలని ఆర్టీసీలోకి యూనియన్లు అనుమతించాలని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ లో కార్మికులు పని భారం తో సత మత అవుతున్నారు ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించడం వల్ల వాటి నిర్మాణంలో అనేక లోపాలు వస్తాయని వాటిని వెంటనే ఆర్టీసీకి అప్పగించాలని దీని వలన ఆర్టీసీ కి లాభాలు వస్తాయని అని వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోని ఆర్టీసీకే అప్పగించాలని అయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు పోరాటలతో సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారులి ఈ కార్యక్రమం లో ఎస్ డబ్ల్ ఎఫ్ రాష్ట్ర ఉపా అధ్యక్షులు ప్రభాకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీని వాసులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కృష్ణయ్య,, వెంకటయ్య, ప్రేమలత, సుమలత లతో పాటు వెంకటేష్, చింతలయ్య, అయూబ్, అర్జున్ లతో పాటు అన్ని డిపో అధ్యక్షులు కార్యదర్శులు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి కి ఘన స్వాగతం పలికిన టిపిసిసి సభ్యులు జగదీశ్వరరావు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుదర్శన్ రెడ్డి ఆదివారం ఢిల్లీ నుండి హైదరాబాద్ కు ఎన్నికల సన్నాహక సమావేశానికి విచ్చేస్తున్న సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.సుదర్శన్ రెడ్డి రాక సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు కూడగట్టి నినాదాలతో స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు జగదీశ్వర్ రావు మాట్లాడుతూ, సుదర్శన్ రెడ్డి దేశానికి ఎంతో సేవ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన గెలుపు ఖాయం. ప్రతి ఓటరు తమ ఆత్మప్రబోధాన్ని అనుసరించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని, సుదర్శన్ రెడ్డి విజయం ద్వారా దేశానికి మేలయ్యే నిర్ణయాలు వెలువడతాయని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందు వాహిని శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి పూజలో పాల్గొని పూజలు చేసిన కొమ్ము సురేష్ కుటుంబ సభ్యులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** సాంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు జరుపుకొని ఉత్సాహపూరిత వాతావరణం లో గణపతి నిమజ్జన కార్యక్రమాలు కూడా జరుపుకోవాలని కొమ్ము సురేష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో హిందూవాహిని ఆధ్వర్యంలోప్రతిష్టించిన, వినాయక మండపాన్ని కుటుంబ సభ్యలతో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఐక్యమత్యంతో ఇలాంటి పండగలు జరుపుకోవాలని అన్నారు. వినాయక చవితి హిందువుల కు పర్వదీనం. మన సనాతన ధర్మానికి ప్రతీక అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా వినాయక చవితి పండుగ జరుపుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రజలు, దేశానికీ వెన్నముక్క లాంటి రైతన్నలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, విజయం, శాంతిని, అందించడమే కాకుండా, మనలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగిస్తు%శీ%దన్నారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ వాహిని.సభ్యులు పాలుగోన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీర%శీ% హర్షవర్ధన్ రెడ్డి 47వ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గోవిందు శ్రీధర్ రెడ్డి మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ నాయకులు బాణసంచా కాలుస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద మారూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు యూరియా కొరత, తులం బంగారం, ప్రతి మహిళకు ?2500 ఉచిత గ్యాస్, ఫ్రీ కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, బిల్లులు వరి ధాన్యానికి ?500 బోనస్ వంటి హామీలను ఏవీ అమలు చేయలేదని పేర్కొన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం మాత్రమే అమలు చేశారని ధ్వజమెత్తారు. ఈ మోసపూరిత ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు. మళ్లీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాలలో సీట్లను కైవసం చేసుకుని బీరం హర్షవర్ధన్ రెడ్డి కి మనందరం పుట్టినరోజు కానుకగా ఇవ్వాలని అన్నారు. జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈదన్న యాదవ్, ఆనంద్ యాదవ్, జయ గౌడ్, మద్దిలేటి, గంగేశ్వర్ గౌడ్, చంద్రయ్య, వై.స్వామి, జెవికె నాయుడు, బాబు, బిచ్చన్న, బీసన్న, కార్తీక్ రెడ్డి, రాజా రెడ్డి, తగరం లక్ష్మి, స్వాములు, బుక్క విష్ణు, శివ, శశిధర్, తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ

**- రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం**

**- మహిళ గౌరవాన్ని కించపరచడం దేశ ప్రజల భావజాలానికి అవమానమని ఆగ్రహం వ్యక్తం**

**- రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైయస్సార్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ధరూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినటువంటి నిరసన కార్యక్రమం వైయస్సార్ చౌరస్తా లో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన, అనుచితమైన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా అలాంటి వ్యాఖ్యలు ఆడవారి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం మర్యాద కాదని తీవ్రంగా విమర్శించారు.భారతీయ సంస్కృతిలో స్త్రీని గృహలక్ష్మిగా, మాతృదేవోభవ అని పూజిస్తారు. అటువంటి ఆడవారి గౌరవాన్ని కించపరచడం దేశ ప్రజల భావజాలానికి అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆడవారిని తక్కువ చేసి మాట్లాడే వాడికి సమాజంలో స్థానం ఉండకూడదని, రాజకీయ నేతగా ఉన్న రాహుల్ గాంధీ కనీస మర్యాదలు పాటించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ అయ్యా, హనుమంతరాయ, వేమారెడ్డి,శేఖర్ అయ్యా,శేఖర్ రెడ్డి, కే రాముడు,అల్వాల్ పాడ్ రాజు,ఉప్పేర్ శీను, ఎమ్మార్పీఎస్ అంజి, పి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



### విధి నిర్వహణలో డిఎస్పీ వై మొగిలయ్య చేతుల మీదుగా రివార్డు అందుకున్న రూరల్ పోలీస్ స్టేషన్ డ్రైవర్ రాజు

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు విధి నిర్వహణలో భాగంగా రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గద్వాల డిఎస్పి వై మొగిలయ్య చేతుల మీదుగా రివార్డు అందుకున్న రూరల్ పోలీస్ స్టేషన్ డ్రైవర్ రాజు.



## గుంతలమయంగా రోడ్డు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రం,మరికల్,చౌడపూర్ మండల కేంద్రాలను,వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు నవాబుపేట సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆదమర్చి వాహనం నడిపితే బురద గుంటలో పడాల్సిన దుస్థితి నెలకొంది.నవాబుపేట నుండి వివిధ గ్రామాలకు వెళ్లాలంటే ఈ రోడ్డు ఒక్కటే ఆధారం,ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## నేడు పెన్షన్ విద్రోహ దినం ధర్నా

**పాలమూరు మేజర్ న్యూస్:** నేడు కలెక్టరేట్ ముందు పెన్షన్ విగ్రహ దినం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎస్ అంతం, ఓ పి ఎస్ సాధన లక్ష్యంగా పోరాడేందుకు అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, గెజిటెడ్ పెన్షనర్స్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ఉద్యోగులు, పెన్షనర్స్ హాజరు కానున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

### సిపిఎస్ రద్దు ఉద్యమంలో పాల్గొనాలి -టిటియు

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహం దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా నిరసన, మధ్యాహ్నం హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో పాల్గొని సిపిఎస్ రద్దు ఉద్యమం విజయవంతం చేయాలని, ఓ పి ఎస్ సాధించుకోవాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జుర్రు నారాయణ గుడిసె యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

## కృష్ణమ్మ ఒడిలోకి చేరుతున్న గణనాథులు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివాలయం దగ్గర ఉంచిన వినాయకుని ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్న ప్రసాదం నిర్వహించి సాయంత్రం నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు వినాయకుని ఉంచిన లడ్డు వేలం పాటలో భాస్కర్ రెడ్డి దంపతులు 25 వేలకి వేలంపాడగా మరొకటి శ్రీకాంత్,మోనేష్ లు 9500 కు వేలంపాట పాడి దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని శివాలయం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం భక్తులందరూ వినాయకుని నిమజ్జనానికి బయలుదేరి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి తీర్థప్రదాసాదాలు స్వీకరించారు. అనంతరం నిమర్జనం కార్యక్రమానికి బయలుదేరి భజనలతో, కోలాటాలతో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమానికి బయలుదేరారు.



### గ్రామాలలో మౌలిక సదుపాయలు కల్పించాలి.

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయని వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మనికుమార్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామంలో సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని దీనితో దోమల బెడద ఎక్కువైందని ప్రజలు అన్నారు.దీని ఫలితంగా ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్య, కలరా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అదేవిదంగా గ్రామాల్లో సకాలంలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లడం లేదన్నారు.అంతర్గత రోడ్డులు అధ్వానంగా మారాయని అన్నారు. గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతైనా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వాలు స్పందించి గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల దృష్ట్యా ముందస్తుగా ఉచిత వైద్య ఆరోగ్య వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు ధర్మవరం రాముడు, పరుశరాముడు, జయన్న, రాజు ఇతరులున్నారు.



## రక్తదానం చేయడం మానవతకు దర్పణం
### -రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రక్తదానం చేయడం మానవతకు దర్పణమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మిలాదున్నబీ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్లోని ఫలక్ నుమాలో ఆదివారం జరిగిన యా రహమతుల్ లిల్ ఆలమీన్ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనడానికి బజ్మే ఖద్రియా కాజ్మీయా జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాష ఖాద్రీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి వెళ్లే ప్రత్యేక బస్సును స్థానిక అబ్దుల్ ఖాదర్ దర్గా ఎదుట రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ జెండా ఊపి ప్రారంభించారు. కొత్వాల్ మాట్లాడుతూ ,ప్రతి ఏడాది మిలాదున్నబీ వేడుకల సందర్భంగా భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని అన్నారు. మనం చేసే రక్తదాన శిబిరం ప్రాణపాయాస్థితిలో ఉన్న మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. జిల్లా కేంద్రం నుంచి వందలాది మంది రక్తదానం చేయడానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ బజ్మే ఖాద్రియ కాజ్మియ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాష ఖాద్రీని అభినందించారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాదీ, ప్రధాన కార్యదర్శి జాకీర్ అడ్వకేట్, సాదతుల్లా హుస్సేని, ఉమర్ కొత్వాల్, మీర్ షోయత్అలీ, జమీర్ ఖాద్రీ, గులాం అహ్మద్ జహీర్, అజ్మత్అలీ, షాఫైసల్, ఎండి.అక్బర్, బజ్మె ఖాద్రీయ కాజ్మీయ అధ్యక్షులు జహంగీర్ పాష ఖాద్రీ, ప్రతినిధులు సయ్యద్ అబ్దుల్ ఖుద్దూస్ కాజ్మి, ఖాజా మైనద్దీన్ అడ్వకేట్, ఇలియాజ్ ముజాహిద్, షాదత్ హుస్సేన్, మొహాసిన్, ఖాజా, తన్వీర్, అఖ్తర్, అసద్, గోరెపాష, అలీం తదితరులు పాల్గొన్నారు.



### డాగ్ స్కాడ్, బాంబు స్క్వాడ్ పోలీసు బృందాల తనిఖీలు.

**కోస్గి మేజర్ న్యూస్:**మండలంలోని గణేష్ మండపాలలో డాగ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్ లతో తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కోస్గి మండల కేంద్రంలో ని వినాయక మండపాలలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్స్ స్కార్డ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు.పండగల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాల నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అట్టి సమాచారము సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించినట్లు వారు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోనీ మతసామరస్యాన్ని చాటాలని నారాయణ పేట్ ఎస్పీ యోగేష్ గౌతమ్ కోరినట్లు వారు వివరించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.



### రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేటకు చెందిన సిద్దోటం శివప్రసాద్(30)శనివారం గురుకుంట గ్రామానికి సొంత పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా గురుకుంట గ్రామ శివారులోని సాయిబాబా ఆలయం సమీపంలో తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుతూ ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గల విద్యుత్ స్తంభానికి ఢీకొని తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శివప్రసాద్ మృతి చెందినట్లు తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని పోమాలలో చోటు చేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన గుట్టమీది సుజాత కిరాణా వ్యాపారం నిర్వహిస్తుంది.ఆదివారం ఉదయం 6గంటలకు అదే గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్(27)అనే వ్యక్తి అక్రమంగా సుజాత కిరాణంలోకి ప్రవేశించి నానా బూతులు తిడుతూ గతంలో రమేష్ పైన ఉన్న కేసును సుజాత విరమించుకోవాలని దాడికి దిగాడు.భయభ్రాంతులకు గురైన సుజాత గట్టిగా కేకలు వేయగా సుజాత భర్త శ్రీశైలం వచ్చి రమేష్ ను వారించాగా వినకుండా శ్రీశైలంను కూడా నానా బూతులు తిడుతూ రాయితో దాడి చేయగా శ్రీశైలంకు ముఖముపైన,మెడపైన గాయాలయ్యాయని,అకారణంగా దాడి చేసినందుకు రమేష్ పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## చిత్రకళ నైపుణ్యాన్ని పెంచుకోవాలి
## -జాతీయ వాద కవి రంగీనేని మన్మోహన్

**పాలమూరు మేజర్ న్యూస్:** బాల బాలికలు చిత్రకళలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని జాతీయ వాద కవి రంగనేని మన్మోహన్ అన్నారు. సామాజిక సేవ యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సీతారామాంజనేయ గ్రంథాలయంలో నా ఊహల్లో గణేశుడు రూపం అంశంపై నిర్వహించిన "చిత్రలేఖన పోటీల్లో ఆయన పాల్గొని బాలబాలికలను అభినందించారు. టీవీ, సెల్ ఫోన్ల కు అలవాటు పడడం వల్ల పిల్లల ఆరోగ్యాలు దెబ్బతింటాయన్నారు.ఆటలు పాటల్లో పాల్గొనేలా పిల్లల్ని ప్రోత్సహించాలని, చిత్రలేఖనం అలవాటు వల్ల మానసిక వికాసం పెరుగుతుందన్నారు. అనంతరం చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న వారిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. మొదటి విభాగంలో లాస్య ప్రథమ, తన్మై ద్వితీయ, యోజిత్ తృతీయ,సాయి లకు అద్వైత్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.రెండవ విభాగంలో: భావిక్ ప్రథమ, అభిలాష్ ద్వితీయ, సిద్ధార్థ్ ఆర్యన్ తృతీయ, .ఆరాధ్య లకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. మూడో విభాగంలో జయలక్ష్మి ప్రథమ, అంజలి ద్వితీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో పాలమూరు యువకవుల వేధిక అధ్యక్షుడు బోల యాదయ్య, ఏ.ఎన్.గౌడ్, నిర్వాహకులు , ఆర్టిస్ట్ మహేష్,విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### వినాయక నిమజ్జన బందోబస్తు పరిశీలించిన భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్

**పాలమూరు మేజర్ న్యూస్:** "గిరిధారి కన్స్ట్రక్షన్ వెంచర్లో వినాయక నిమజ్జన బందోబస్తును భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ పరిశీలించారు. ఆదివారం భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలోని గిరిధారి కన్స్ట్రక్షన్ వెంచర్లో కాలనీ వాసులు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని కుటుంబ సభ్యులు, చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పటం అభినందనీయమన్నారు. కాల్ నివాసులు ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు. అనంతరం వినాయక నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి సమస్యలు రాకుండా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్ల కు విగ్రహాలకు తగలనీయకుండా, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో వెళ్లేలా చూశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



### స్థానిక సంస్థల ఎలక్షన్లో బిజెపి సత్తా చూపించాలి....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అజిత్ సింహారెడ్డి ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ఇన్చార్జిల నమోదు, అదేవిధంగా పార్టీ భవిష్యత్తు ఎన్నికల కార్యచరణ గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి స్థానిక సంస్థల ఎలక్షన్లో నర్వ మండలం లో బిజెపి సత్తా చూపించాలి అని అన్నారు. జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులను ఎంపీపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకునే విధంగా మనమందరం కలిసికట్టుగా పని చేస్తూ ముందుకు వెళ్లాలని దశాదిశాన్ని నిర్దేశించడం జరిగింది. మరియు వివిధ గ్రామాల నాయకుల నుండి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఆదివారం రోజు ఉందే కోడ్ గ్రామ వార్డు మెంబర్ కృష్ణయ్య మరియు తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ లలితమ్మ, జిల్లా నాయకులు కురువ సత్యం, నర్వ గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ వెంకటేశ్వరరావు, నర్వ గ్రామం మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు,, ఉందే కోడ్ మాజీ సర్పంచ్ జగన్నాథం, ఉందే కోడు మాజీ ఎంపిటిసి నీరజ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయరామ్, నర్వ మండలం కోశాధికారి రాంపురం యాదవ రెడ్డి, ప్రస్తుత నర్వ మండల ఉపా అధ్యక్షులు, మరియు మాజీ ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహులు, హోటల్ హనుమంత్ రెడ్డి, రామ్ రెడ్డి గారు, సాకలి బొజ్జన్న, మరియు బిజెపి పార్టీ మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు. బీజేవైఎం నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సింగిల్ విండో డైరెక్టర్ రాజు అకాల మరణం దురదృష్టకరం

### మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూర్ కు చెందిన సింగిల్ విండో డైరెక్టర్ వీబీ రాజు గుండెపోటుతో అకాల మరణం చెందడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కందూరులో మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతినికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా రాజు స్వర్గీయ మాజీ ఎంపీపీ కందూరు నారాయణ సోదరుడు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు టి శ్రీనివాస్ రెడ్డి మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజాఘోరీ, సింగిల్ విండో కార్యదర్శి వెంకటయ్య, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, సంజీవరెడ్డి, బొడ్డు రమేష్ వెంకటేష్ యాదవ్, స్థానిక నాయకులు ఉన్నారు.

## పగిడిమారి గ్రామంలో ఘనంగా బలరామ జయంతి వేడుకలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని పగిడిమారి గ్రామంలో శనివారం సాయంత్రం బలరామ జయంతి ఉత్సవాలు ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా జరిగాయి. గ్రామ అధ్యక్షుడు మన్నే నాగార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జై జవాన్ – జై కిసాన్, రైతు లేనిదే రాజ్యం లేదు %–% భోజనం లేదు వంటి నినాదాలతో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు శాస్త్రమూల బాలప్ప, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, పట్టణ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ, టి. బుగ్గప్ప, గ్రామ కార్యదర్శి రఘునందన్ రావు, మాజీ అధ్యక్షుడు జేగిరాం నరసింహారెడ్డి హాజరయ్యారు. అలాగే రైతు శ్రేయోభిలాషులు కె. బసవరాజ్ గౌడ్, గోపాల్ రెడ్డి, జయవంత్ రెడ్డి, కురువ బీరప్ప, పూజారి శరణప్ప, కిష్టారెడ్డి, వేణు గౌడ్, తిమ్మన్న గౌడ్, మొగులప్ప గౌడ్, రమేష్ మన్నె తదితర పెద్దలు పాల్గొన్నారు. రైతులు విశేషంగా హాజరుకావడంతో కిసాన్ సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజ్వార్‌లో పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి దాతల విరాళాలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి గర్భగుడి పునర్నిర్మాణానికి స్థానిక దాతలు విశేషంగా సహకరిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామ రైతులు గుయ్యాలి నాగిరెడ్డి రూ.1,11,111, ఉప్పు మారుతి రూ.51,111, మీదిగేరి గణేష్ రూ.50,000, మరికల్‌కు చెందిన కుర్వ శ్రీనివాస్ రూ.51,000 విరాళాలను ఆలయ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య, సుధాకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో ముందుకు వచ్చి ఆలయ పునర్నిర్మాణం విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల భక్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రాజప్ప, నాగరాజు చారి, గోవింద్ రెడ్డి, వెంకప్ప గౌడ్, రాఘవేంద్ర, పత్తి ఆంజనేయులు, వెంకటప్ప, అశోక్, రామలింగం గౌడ్, హనుమంతు, గుయ్యాలి గోపాల్ రెడ్డి, తులసీదాస్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా తెప్పించి రైతుల కష్టాలు తీర్చండి...

- రాజకీయాలు పక్కన పెట్టి రైతుల సమస్యను పరిష్కరించాలి...
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి...



**మక్తల్ మేజర్ న్యూస్ :** యూరియా తెప్పించి రైతు కష్టాలు తీర్చాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తెల్లవారుజామున 3 గంటలకే రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడాల్సి వస్తుందని, 14 ఎకరాలున్న రైతుకు ఒక బస్తా యూరియా ఏ మాత్రం సరిపోతుందని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే ఇకపై నిరంతరంగా పోరాడుతానని, రాజకీయాలు పక్కన పెడుతున్నానని ఆయన తెలిపారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ... యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేంద్రంలో తమ ప్రభుత్వం లేదని సమాధానం ఇస్తున్నారని చెప్పారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ కేంద్రంలో బీజేపీ అధికారంలోనే ఉన్నప్పటికీ యూరియా కొరత రాలేదని గుర్తు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే కొరత లేకుండా చూసుకున్నారని అన్నారు.యూరియాను బ్లాక్‌లో అమ్మకుండా రైతులకు నేరుగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల తరపున తాను యూరియా అడిగితే రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో తనపై వ్యంగ్యంగా మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కన పెట్టి రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరారు. వ్యవసాయ అధికారులు వెంటనే స్థానిక షాపులను తనిఖీ చేసి బ్లాక్ దందాను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా భూసేకరణ విషయంలోనూ రైతులకు సరైన ధర చెల్లించి భూములు సేకరించాలని రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, మాజీ కౌన్సిలర్లు అన్వర్, మొగులప్ప, జగ్గలి రాములు, బిఆర్ఎస్ నాయకులు జుట్ల సాగర్, శివారెడ్డి, చందాపూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు గా నిలవండి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు . ఈ శిబిరంలో అనేక మంది యువకులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ "రక్తదానం ఒక గొప్ప సేవ. మనం ఇచ్చే రక్తం ఇంకొకరి ప్రాణాన్ని కాపాడుతుంది. ప్రతి ఆరోగ్యవంతమైన యువకుడు ఈ సేవలో ముందుండాలని రక్తదానం చేయడం వలన మన ఆరోగ్యానికి కూడా మంచే జరుగుతుందని అన్నారు సమాజానికి ఉపయోగపడే ఈ మహత్తర కార్యంలో అందరూ తరచూ పాల్గొనాలి" ప్రతి యువకుడు తన సామాజిక బాధ్యతగా భావించి ఇలాంటి రక్తదాన శిబిరాలలో పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. చౌరస్తా అసోసియేషన్ సభ్యుల సేవా తపనను ప్రశంసించారు. కార్యక్రమంలో చౌరస్తా అసోసియేషన్ సభ్యులు శివ శంకర్ రెడ్డి, వరుణ్, అరుణ్ సాయి, సందీప్ రెడ్డి, లక్ష్మరెడ్డితో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ఊట్కూరులో డ్రైనేజీ సమస్యలు – ప్రజలు ఆవేదన





**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని కుర్వగేరి వెంకటేశ్వర నగర్లో మురుగునీరు సమస్య స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. కోట మైసమ్మ కమిటీ హాల్ రోడ్డుపై నిరంతరం మురుగునీరు ప్రవహించడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రత్యేకంగా మేలపోళ్ళ రాములు ఇంటి వెనకాల మురుగునీరు చేరి, అక్కడి ఇళ్లలోకి చెత్తాచెదారం, పాములు రావడంతో నివాసులు, ముఖ్యంగా చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షం పడితేనే మురుగునీరు, చెత్తాచెదారం, పాములు ఇళ్లలోకి చేరిపోవడం మరింత భయాందోళనలకు గురిచేస్తోంది. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించినా, దానిని పక్కనే కుప్పలుగా వేసి 20 రోజులుగా తరలించకపోవడం వలన సమస్య మరింత తీవ్రమైంది. వర్షం పడితే ఆ మట్టి, చెత్త మళ్లీ డ్రైనేజీలో చేరి అవరోధాలు కలిగిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, నామమాత్రపు పనులు మాత్రమే జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి జిల్లా నాయకులు.



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ,భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకృతి వైపరీత్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దేశ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందిస్తున్నారు.మన ప్రాంతం లోనూ భారీ వర్షాలకు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సేవలందించాలని సూచించడం హర్షించ దగ్గ విషయమని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనియాడారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్కీభత్ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిని ,రమేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండ బుచ్చిరెడ్డి ,మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరమ్మ,జిల్లా కౌన్సిల్ సభ్యులు యాదయ్య, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757